ప్రజాశక్తి

ఆదివారం 21 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

ఎన్నికల నిర్వహణకు బడ్జెట్ విడుదల

- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బడ్జెట్ నిధులు కూడా విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అదే విధంగా వీల్ చైర్లు, బ్రెయిలీ ఓటర్ స్లిప్పులు, బ్రెయిలీ పోస్టర్లను, హెల్ప్‌డెస్క్‌లను పోలింగ్ స్టేషన్‌లలో ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫార్మ్ 6,8కు సంబంధించి 7 రోజులు దాటిన దరఖాస్తులు 300 మాత్రమే ఉన్నాయని, 7 రోజులు లోపల ఉన్న దరఖాస్తులు 7 వేల వరకు ఉన్నాయని, ఈ నెల 22 లోపు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి టిఎ, డిఎలకు సంబంధించి ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బడ్జెట్ ఇచ్చామన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో షెడ్, తాగు నీరు, ఫర్నిచర్, బ్యారీకేడింగ్ ఏర్పాట్లు చేసేందుకు ప్రతి పోలింగ్ కేంద్రానికి బడ్జెట్‌ను కేటాయించా మన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారులు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించా లన్నారు. పోలింగ్ పార్టీలకు అవసరమైన వాహనాల వివరాలను ఏప్రిల్ 20లోపు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు ఇవ్వా లన్నారు. రానున్న రోజుల్లో సాధారణ ఎన్నికల నామినేషన్లు దాఖలు, అధిక సంఖ్యలో ప్రచారాల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఒక అదనపు విఎస్‌టి బందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థి

డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో సిపిఎం శ్రేణులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ను గెలిపించాలని శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని 35వ వార్డు చింతల ముని నగర్, భవాని నగర్, అయ్యప్ప స్వామి నగర్ శివప్ప నగర్ ప్రాంతంలో ఇండియా వేదిక అభ్యర్థి డి. గౌసేదేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం ఇన్చార్జి ఎం.రాజశేఖర్, బికె.రామకృష్ణ అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం అభ్యర్థికి పూలమాలలతో సత్కరించి బ్రహ్మరథం పట్టారు. పాణ్యం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ 2014 నుండి అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ధరలు తగ్గించేందుకు వార్త 3లో

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్

వైసిపి, టిడిపి బిజెపితో దోస్తీ, పొత్తు

- కోడుమూరు సభలో వైఎస్.షర్మిల

మాట్లాడుతున్న ఎపిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్షమైన టిడిపి కేంద్రంలోని బిజెపి పార్టీతో వైసిపి దోస్తీ చేస్తోంది, టిడిపి పొత్తుపెట్టుకుందని రాష్ట్ర రాష్ట్ర ప్రయోజనాలు ఆపార్టీలకు పట్టవని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయె చేపట్టిన న్యాయ్‌యాత్ర శనివారం కర్నూలు జిల్లా కోడుమూరులో కొనసాగింది. ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ, ఎంపి అభ్యర్థి రామ్ పుల్లయ్య యాదవ్‌ను పరిచయం చేశారు. షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డికి బిజెపితో దోస్తీ కావాలి, ప్రతిపక్ష టిడిపి అధినేత నారా చంద్రబాబుకు పొత్తు కావాలి తప్ప ప్రజల పక్షాన అండగా నిలబడే ఊసే లేదని విమర్శించారు. రాష్ట్రంలో వార్త 3లో

పిడుగు పాటుకు ఒకరు మృతి

- మరో చోట 25 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల మండలంలో శుక్రవారం రాత్రి వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడి ఓ వ్యక్తి, 25 గొర్రెలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు.. వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన గొల్ల శేఖర్ (49) గడివేముల మండలం చిందుకూరు గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి పొలంలో శుక్రవారం సాయంత్రం గొర్రెలను మేపుతుండగా పిడుగు పడింది. గొల్ల శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి భార్య గొల్ల సరస్వతి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై

మృతి చెందిన గొల్ల శేఖర్

బిటి వెంకటసుబ్బయ్య తెలిపారు. అలాగే మండలంలోని గడిగరేవుల గ్రామానికి చెందిన చింతల కృష్ణుడు, చింతల రాముడుకు చెందిన 25 గొర్రెలు పిడుగు పడి మృతి చెందాయి. దాదాపు 3 లక్షల దాకా నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పశు వైద్య వార్త 3లో

మూడో రోజూ అంతంతే..

వార్త 3లో

బనగానపల్లె కోటపై టిడిపి జెండా ఎగరేస్తాం

- నిరాడంబరంగా బిసి జనార్దన్‌రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధించి టిడిపి జెండాను ఎగరేస్తామని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం బనగానపల్లె బిసి గురు రెడ్డి కాలనీ దర్గాలో బిసి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం అక్కడి నుండి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో నిరాబండరంగా వచ్చి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రిట్నరింగ్ అధికారి కామేశ్వరరావు సమక్షంలో ఎన్నికల నియామవళి ప్రకారం నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా , కుమారుడు బిసి మనోహర్ రెడ్డి , కుమార్తెలు మనోరమ రెడ్డి, మహాలక్ష్మీ, అల్లుడు రమణ రెడ్డి, పుస్కిన్ రెడ్డితో పాటు సోదరులు మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి, బిసి రామనాథ్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్త 8లో

బనగానపల్లె స్థానానికి టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బిసి జనార్దన్ రెడ్డి

రాజా విష్ణువర్ధన్ రెడ్డికి టిడిపి నివాళి

ప్రజాశక్తి-సి బెళగల్

రాజా విష్ణు వర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు ఈరన్న గౌడ్, చిన్న తిమ్మప్ప, భీమన్న, చంద్రశేఖర్, నాగార్జున తదితరులు శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టిడిపి మండల పార్టీ కార్యాలయంలో వేదిక ఏర్పాటు చేసి ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి రాజకీయ నాయకులుగా కోడుమూరు నియోజకవర్గంలోనే కాకుండా అనేక అభివృద్ధికి పాటుపడ్డారని పలువురు అన్నారు. ఆయన తనయుడు రాజా విష్ణువర్ధన్ రెడ్డి రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజా విష్ణువర్ధన్‌రెడ్డి నిస్వార్థ రాజకీయ నాయకులుగా రాణించి సౌమ్యులుగా గుర్తింపు సంపాదించుకొన్నారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, కొత్తకోట హరి, వెంకటప్ప, పౌలు, చెన్నప్ప,మద్దిలేటి, గౌస్ పాల్గొన్నారు.

హోలిష్టిక్ ప్రోగ్రెస్ కార్డులను సరళతరం చేయాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను సరళతరం చేయాలని ఫాఫ్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. శనివారం డిఇఒ కె. శామ్యూల్‌ను ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ నుండి యుఆర్ఎ రవికుమార్ ఎపిటిఎఫ్ 257 నుండి ఎం రంగన్న ఎపిటిఎఫ్ 1938 నుండి మరియానందం హెచ్ఎంఎ నుండి శ్రీనివాస్ యాదవ్ ఆప్తానుండి సేవా నాయక్ ఎస్‌టియు నుండి టికె.జనార్ధన్ ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోకారి సెక్రటరీ జనరల్ తిమ్మప్ప మాట్లాడుతూ విద్యార్థుల ఎగ్జామ్ మార్క్స్ నమోదు చేయుటలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో 4 ఎఫ్ఎలు , ఎస్ఎ మార్కుల నమోదు విధానం వేరుగా ఉండటం వలన మొదటి నుండి మళ్ళీ అన్ని పరీక్షలు మార్కులు, కోకరిక్యులర్ యాక్టివిటీస్ మార్కులు నమోదు చేయవలసి వస్తుందన్నారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు కే బాబురావు

నేడు కర్నూల్‌లో వైఎస్ షర్మిల బస్సు యాత్ర

-కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ప్రకటన కూడా

-డిసిసి అధ్యక్షుడు కే బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల కర్నూలులో ఆదివారం బస్సు యాత్ర నిర్వహిస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. బాబురావు పేర్కొన్నారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలను, నాయకులను కోరారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ప్రకటన కూడా చేస్తారన్నారు. కార్యకర్తలు కూడా విద్వేషాలకు పోకుండా ప్రకటించిన అభ్యర్థి గెలుపునకు పని చేయాలని కోరారు. శనివారం కర్నూలు డిసిసి కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు జిల్లా ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు నియోజక వర్గాలలో యాత్ర విజయవంత మైందన్నారు. కర్నూలు నగరంలో ఉదయం10 గంటలకు యాత్ర బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్, శ్రీరామ టాకీస్, రాజవిహార్, కిడ్స్ వరల్డ్, కోట్ల సర్కిల్, కొండారెడ్డి బురుజు, పాత బస్టాండ్, కింగ్ మార్కెట్, గడియారం హాస్పిటల్, చౌకు ప్రాంతంలో పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. అక్కడి నుండి ఓపెన్ టాప్ వాహనంలో ర్యాలీగా పూల బజార్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కుమ్మరి వీధి నాలుగు రస్తాలు, జమ్మి చెట్టు వరకు జోహారాపురం మీదుగా నంద్యాల జిల్లా లోనికి యాత్ర ప్రవేస్తుందని, అనంతరం రాంపుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల కర్నూల్ నగర ఎపి న్యాయ యాత్రను కర్నూలు నగర ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని తెలిపారు. సమావేశంలో డిసిసి గౌరవ అధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్‌విల్సన్, డిసిసి ఉపాధ్యక్షులు బి బతకన్న కె. వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రణాళిక కమిటీ చైర్మన్ ఎస్.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తొత్తు పార్టీలను ఓడిద్దాం : సిపిఎం

నేతాజీ హౌసింగ్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : బిజెపి తొత్తు పార్టీలయిన వైసిపి, టిడిపిలను ఓడించి సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలో 37వ వార్డు సోమిశెట్టి ఎస్టేట్ , నేతాజీ హౌసింగ్ కాలనీ ఏరియాలలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్ ని గెలిపించాలని సిపిఎం నగర కార్యదర్శి టి .రాముడు. జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు, సి.గోవిందు, డి.లక్ష్మన్న, డి.అబ్దుల్ దేశాయ్,. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్,, ఐద్వా జిల్లా నాయకురాలు కెఎస్..పద్మ వార్డు పార్టీనాయకులు ఎం.జమ్మన్న. ఎం.జానీ, వి.శంకర్, సిపిఐ నాయకులు రహిమన్, అన్వర్‌బాషాలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయిని గెలిపించాలని కోరారు. దేశాన్ని , రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన బిజెపి ఆ పార్టీకి తొత్తుగా ఉన్న వైసిపిని, ఆ పార్టీతో పొత్తులో ఉన్న టిడిపిని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, పాణ్యం నియోజక వర్గ అభివృద్ధి చెందాలన్నా, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా, కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బల పరుస్తున్న సిపిఎం్ అభ్యర్థి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కర్నూలు క్రైమ్: పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌసేశాయిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు జి, రామన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన కర్నూలు నగరంలోని షరీన్ నగర్‌లో పలువురు సిపిఎం నాయకులతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎం నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతారన్నారు. గౌస్‌దేశాయ్‌ను గెలిపించి చట్టసభల్లోకి పంపితే ప్రజా సమస్యలపై పోరాడేందుకు మరింత అవకాశం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏసు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ం పాల్గొన్నారు.

ప్రచారంలో రామన్న, తదితరులు

సిపిఎం కార్యకర్త చంద్రావతి ఇకలేరు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కల్లూరుకు చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త చంద్రావతి(55) శనివారం మృతిచెందారు. ఆరోగ్యంగా ఉన్న ఆమె ఆకస్మికంగా అస్వస్తతకు గురయి ఇంట్లోనో తుదిస్వాస విడిచారు. ఆమె ఉదయాన్నే మేల్కొని అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇంటికి వచ్చి అలసటగా ఉందని , ఎవరూ నా నిద్రకు ఆటంకం కలిగించవద్దను కుటుంబసభ్యులకు తెలిపారు. నిద్రలోనే చని పోయారు. ఆమె చాలా కాలంగా సిపిఎం కార్యకర్తగా , ఐద్యా నాయకురాలుగా పని చేస్తున్నారు. ఆమె కుటుంబమంతా సిపిఎంలో పని చేస్తున్నారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. అప్పటి 37వ వార్డులో చలపతిని సిపిఎం కార్పొరేటర్‌గా గెలిపించడానికి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆమె మృతికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శిగౌస్‌దేశాయ్, నాయకులు రాముడు, ఎం.రాజశేఖర్, చలపతి, వెంకట్రాముడు , రమణమూర్తి, శ్రీనివాసులు తదితరులు చంద్రావతి భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. ఆమె మృతి పార్టీకి, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని వారు విచారం వ్యక్తం చేశారు.

చంద్రావతికి నివాళ్లు అర్పిస్తున్న పి.నిర్మల, చలపతి, ఎం.రాజశేఖర్ , వెంకట్రాముడు

ఎన్నికలు దగ్గర పడినా.. ప్రచారం చేయని పార్టీలు

నిరుత్సాహంలో నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-తుగ్గలి

ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు ఇంతవరకు మండలంలో ప్రచారానికి నోచుకోలేదు. దీంతో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు నిరుత్సహంలో ఉన్నారు. వైసిపి తరపున కంగాటి.శ్రీదేవి ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. టిడిపి తరపున శ్యాంబాబు, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థులు ఇంతవరకు మండలంలో ఎక్కడ ప్రచారం నిర్వహించలేదు. ఎన్నికలు దాదాపు 20 రోజులు మాత్రమే ప్రచారం చేసే అవకాశం ఉంది. అయితే పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ఉన్నాయా లేదో అన్న అనుమానాల వ్యక్త పరుస్తున్నారు. ఎన్నికల సమీపిస్తున్న కనీసం నాయకుల తోటి ప్రచారాలు కూడా ఇంతవరకు మొదలు పెట్టలేదు. తుగ్గలి మండలంలో 23 గ్రామపంచాయతీలు, 52 గ్రామాలు, 49వేల ఓట్లు ఉన్న మండలంలో అటు వైసిపి ఇటు టిడిపి, సిపిఐ ఇంతవరకు గ్రామాలలో తమకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించకపోవడం ఏంటని అనుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి దాదాపు 35 రోజులు కావస్తున్నా ఇంతవరకు ఏ పార్టీ కానీ తమకు ఓటు వేయాలని అడిగిన పాపాన పోలేదు. కేవలం జాతరలో, తిరుణాలలో, పెళ్లిళ్లలో, దేవర ఉత్సవాలలో ఎమ్మెల్యే అభ్యర్థులు కనపడతారే తప్ప ఇంతవరకు మాత్రం గ్రామాలలో ప్రచారం నిర్వహించలేదు. దీంతో గ్రామాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తీవ్ర నిరుత్సాహనీకి గురైనట్లు తెలుస్తోంది.

వైసిపినేత రాజశేఖర్ రెడ్డికి శ్రీదేవి నివాళి

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధి లోని ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి(50) అనారోగ్యంతో మతి చెందడంతో ఆయన మృతి దేహం పై ఎమ్మెల్యే శ్రీదేవి శనివారం నివాళులు అర్పించారు. గత కొంతకాలం నుండి రాజశేఖర్ రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో 5 రోజుల క్రితం కర్నూలులోనే ఒక ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన మతి చెందారు. దీంతో శనివారం ఎద్దులదొడ్డి గ్రామంలో జరిగిన అంత్యక్రియలలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మతి చెందిన రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారులు శ్రీనివాస్ రెడ్డి, వైసిపి యువ నేతలు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు విజయలక్ష్మి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డి భౌతిక కాయం వద్ద శ్రీదేవి నివాళి

గెలుపును రాజావర్ధన్ రెడ్డికి అంకితమిస్తా : బస్తిపాటి నాగరాజు

ఆశయ సాధన కోసం కృషి చేస్తాం: బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఎంపీగా గెలిచి తన విజయాన్ని దివంగత కర్నూలు మాజీ ఎంపి.పి , టిడిపి నాయకుడు రాజవర్ధన్ రెడ్డికి అంకితం చేస్తానని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. రాజవర్ధన్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా వారు ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.నాగరాజు మాట్లాడుతూ రాజవర్ధన్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు... తమ రాజకీయ ఎదుగుదలను ప్రోత్సహించింది రాజవర్ధన్ రెడ్డేనని.. తనకు ఎంపి టిక్కెట్ రావడానికి మొదటగా బీజం వేసింది కూడా ఆయానేనన్నారు.. ఈ ఎన్నికల్లో ఎంపి గా గెలిచి ఆ పదవిని రాజవర్ధన్ రెడ్డికి అంకితం ఇస్తానని నాగరాజు తెలిపారు.. బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ... రాజ వర్ధన్ రెడ్డి మృతి పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆలోచనలు, ఆచరణ ఎల్లప్పుడూ ప్రజల కోసమే ఉండేవన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాలకు చెందిన టిడిపినాయకులు, కార్యకర్తలు,రాజవర్ధన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

రాజవర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాగరాజు

మూడో రోజూ అంతంతే..

- కర్నూలు జిల్లాలో 9, నంద్యాలలో 11 నామినేషన్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

నామినేషన్ల మూడో రోజైన శనివారం నామినేషన్లు మందకొడిగా దాఖలయ్యాయి. కర్నూలు 9, నంద్యాల జిల్లాలో 11 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు ఎంపీ స్థానానికి ఒకటి, అసెంబ్లీ స్థానాలకు ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు అసెంబ్లీ స్థానానికి ఇద్దరు, పత్తికొండ స్థానానికి ఒకరు, కోడుమూరు స్థానానికి ఇద్దరు, ఎమ్మిగనూరు స్థానానికి ఒకరు, ఆలూరు స్థానానికి ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల జిల్లాలో నంద్యాల పార్లమెంట్ స్థానానికి ఒకటి, అసెంబ్లీ స్థానాలకు పది నామినేషన్లు దాఖలయ్యాయి. ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి ఒకరు, శ్రీశైలం స్థానానికి ఒకరు, నందికొట్కూరు స్థానానికి ఒకరు, నంద్యాల స్థానానికి 4, బనగానపల్లె స్థానానికి ఇద్దరు, డోన్ స్థానానికి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు.

కర్నూలు జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా రెడ్డిపోగు విజయ భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా పులి జాకబ్, సింగారి చంద్రశేఖర్, పత్తికొండ అసెంబ్లీ స్థానానికి కంగాటి రామమోహన్ రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ స్థానానికి అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అండా మీనా కుమారి, వైసిపి తరపున యాపదిన్నె పెద్ద మద్దిలేటి, ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా గువ్వల నారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఆలూరు అసెంబ్లీ స్థానానికి టిడిపి తరపున బి.వీరభద్రగౌడ్, బి.గిరి మల్లేష్ గౌడ్ నామినేషన్లు దాఖలు చేశారు.

నంద్యాల జిల్లాలో నంద్యాల పార్లమెంట్ స్థానానికి టిడిపి తరపున డాక్టర్ బైరెడ్డి శబరి నామినేషన్ దాఖలు చేశారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున చాకలి పుల్లయ్య, శ్రీశైలం అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున కార్తీక్ రెడ్డి సింగారెడ్డి, నందికొట్కూరు స్థానానికి టిడిపి తరపున కాకరవాడ చిన్న వెంకటస్వామి నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల అసెంబ్లీ స్థానానికి యుగ తులసి పార్టీ తరపున రమేష్ సల్లా, జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ తరపున గంజి వెంకటేశ్వర్లు, ఆల్ పీపుల్స్ పార్టీ తరపున మంజుల సుబ్బరాయుడు, బహుజన సమాజ్ పార్టీ తరపున ఐజె.వెంకట రమణ నామినేషన్లను దాఖలు చేశారు. బనగానపల్లెకి టిడిపి తరపున బిసి.జనార్ధన్‌రెడ్డి, ఆయన భార్య బిసి ఇందిర, డోన్ స్థానానికి టిడిపి తరపున కోట్ల జయసూర ప్రకాష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

ఆలూరుకు టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వీరభద్ర గౌడ్

పిడుగు పడి వ్యక్తి మృతి

మొదటి పేజీ తరువాయి... సిబ్బంది డాక్టర్ గోవింద నాయక్, డాక్టర్ పావని, పశు వైద్యశాల సహాయ సంచాలకులు కమలాకర్, కొర ట్టమద్ది పశు వైద్యులు నవీన్‌లు శనివారం సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. ఆర్ఐ సుబ్బయ్య, వీఆర్వో, సర్పంచి రామ్మోహన్ రెడ్డి, వాసుదేవ, గొర్రెలమేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, వైస్ సర్పంచ్ గోధప్రసాద్, గ్రామ పెద్దలు నారాయణ, గోపాలయ్యలు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సర్పంచి కోరారు.

పెద్ద కంబలూరులో ఎస్ఐ పల్లెనిద్ర

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో శనివారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి త్వరలో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎలాంటి గొడవలు చేయకుండా ఉండాలని ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే అందరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించండి

మొదటి పేజీ తరువాయి... జిఎస్‌టి చట్టం తెస్తున్నామని ప్రజలకు మాయమాటలు చెప్పి జిఎస్‌టి చట్టం వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని ప్రజలకు వివరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు ఎంత ఉండేవి మనకందరికీ తెలిసిన విషయమేనని అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడీ ధరలు రెట్టింపు చేశాడని ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. చింతలమునినగర్ ప్రాంతంలో మంచినీటి పైప్‌లైన్స్లు సరిగ్గా లేక పోవడం వల్ల మంచినీటి సమస్య తీవ్రస్థాయిలో ఉందని నన్ను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే మీకోసం పనిచేసి మీ సమస్యలు పరిష్కారం కోసం కషిచేస్తానన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తామని, మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి కనీసం తాగడానికి మంచినీళ్లు ఇవ్వలేనప్పుడు అతనికి ఎందుకు ఓట్లు వేస్తాం నాయనా నీకు కచ్చితంగా ఓట్లు వేస్తామని హామీ ఇచ్చారు. భూ కబ్జాలకు పాల్పడే నాయకులు మాకు వద్దు అంటూ మీలాంటి ప్రజా సేవకులను మేము ఖచ్చితంగా గెలిపించుకుంటామని సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయిని పూలమాలలతో సత్కరించి అభినందిచారు. టిడిపి,వైసిపి పాలకులు అభివృద్ధి నిరోధకలుగా మారారని ఈ ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెబుతామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే మీలాంటి నాయకులకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని కొనియాడారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగాకోరు విధానాల వల్ల రాష్ట్రంలో వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దివాళా కోరు విధానాల వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని విమర్శించారు. ప్రచారంలో సిపిఎం సీనియర్ నాయకులు రమణ మూర్తి, గోవిందు, వెంకటరాముడు, నాగరాజు, సుధాకరప్ప, ఎస్టేట్ హమాలి యూనియన్ నాయకులు గోవిందు , మద్దిలేటి, ఐ.రాజు ,సుధాకర్, చిన్న ఆనంద్ పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి బిజెపితో దోస్తీ, పొత్తు

మొదటి పేజీ తరువాయి... టిడిపి, బిజెపి, జనసేనల కలయిక ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీని తలపిస్తుందని అన్నారు. బిజెపి అంటే బాబు జగన్ పవన్ ముగ్గురే అని అన్నారు. ఈ మూడు పార్టీలలో ఏ పార్టీకి ఓటు వేసినా అది బిజెపికే చేరుతుందన్నారు. మీ ఓటు డ్రెయినేజీలో వేసినట్లు అవుతుందని ప్రజలందరూ దయచేసి ఆలోచించుకోవాలని అన్నారు. ఈ నాలుగున్నర యేళ్ల పరిపాలనలో మాట తప్పను మడమ తిప్పను అని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, ఒక డిఎస్‌సి కూడా వేయలేదని ఇవన్నీ వేయకపోగా డిఎస్‌సి , స్పెషల్ స్టేటస్, క్యాపిటల్ పేరుతో నాసిరకం మద్యం తయారు చేసి విక్రయించి రాష్ట్రంలో ప్రజల యువకుల ప్రాణాలతో చెలగాట మారుతున్నారని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 25 శాతం మంది ప్రభుత్వం విక్రయిస్తున్న నాసిరకం మద్యం తాగి లివరు కిడ్నీలు చెడిపోయి మృతి చెందుతున్నారని అన్నారు. ఇక సాగునీటి విషయం తర్వాత తాగునీటికే రాష్ట్రంలో ప్రజలు కటకటలాడుతున్నారని అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు వైఎస్ఆర్ కల పూర్తి చేసి లక్షఎకరాలకు సాగునీరు ఇవ్వాలని అనుకున్నారు. ప్రాజెక్టును జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వకుండా పండుగలా ఉండే వ్యవసాయాన్ని దండుగ చేశారని చెప్పారు. పంట నష్టపోతే కనీసం నష్టపరిహారం ఇవ్వలేదని, యువతకు 2.35 లక్షల ఉద్యోగాలు అని మోసం చేశారని, మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశం అమలు కాలేదన్నారు. బిజెపి సర్కారుకు బానిసలుగా మారి పొత్తు, దోస్తీల కోసం పాకులాడుతున్న వీళ్లా వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసులని విమర్శించారు. రాష్ట్రంలోనూ దేశంలోను ప్రజలను రక్షించేది కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రైతులకు రూ. రెండులక్షల రుణమాఫీ. రాష్ట్రానికి పది సంవత్సరాలు పాటు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కోడుమూరు ఎమ్మెల్యేగా మురళీకృష్ణను కర్నూలు ఎంపీగా రాంపుల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు నాగమధు యాదవ్, సిపిఎం నాయకులు గపూర్ మియ్యా, సిపిఐ నాయకులు రాజు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

DISPUTE NO. 134/2023

Between:
M/s. Capital Chit India Pvt Ltd Kurnool ..... DISPUTANT

V/s

Katha Venkata Ramudu and Others ..... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 4

(1) Katha Venakata Ramudu s/o K. Buddanna, aged about 63 years, Hindu, Redt. Asst. Reserve Sub Inspector of 2nd Battalion, A.P.S.P Kurnool resident of Plot.no:188 & 189, Ullachala Road, Adithya nagar, Kurnool city and district.
(2) Madiga Ramanjineyulu s/o M. Sullanna, aged about 37 years, Hindu, working as Police Constable, 2nd Battalion, A.P.S.P. Kurnool city and district. Resident of H.No:- S2/188, SAP Camp, Kurnool city and district.
(3) Gorava Ramanna s/o G. Neelakantapp, aged about 59 years, Hindu, working as Head Constable, Kurnool city-518 050. Kurnool District, resident of H.no: S/11-1073, 2APSP Camp, Kurnool city and district.
(4) Kattamedi Venkateswarlu s/o K. Sarabbaiah, aged about 37 years, Hindu, working as Polce Constable, Kurnool city and dist, resident of H.No:- S/11/1208, SAP Camp, Kurnool city and district.

పై దావ నందు DISPUTANT కంపెనీ వారు వారికి రావాల్సిన బాకీ మొత్తం రూ.1,40,400/- అసలు మరియూ ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పైనా దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు OPPONENTS అయిన మీరు తేది.30-04-2024వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరుపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకోగలరు. లేనిచో మీకు ఏలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తిర్మనించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 30-04-2024

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

DISPUTE NO. 136/2023

Between:
M/s. Capital Chit India Pvt Ltd Kurnool ..... DISPUTANT

V/s

Narayana gari Syamala Devi and Others ..... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 5

(1) Narayana gari. Syamala Devi w/o A. Prasad, aged about 55 years, Hindu, resident of H.no: 45-24-2E. Ashok Nagar, Kurnool city and district.
(2) Avvari Prasad s/o A. Pedda Pullaiah, aged about 54 years, Hindu, working as a S.G.Teacher.M.P.P.School (Hw), Govardhanagrir(Vg), Veldurthy(Md), Kurnool Dist. Resident of H.no: 45-24-2E, Ashok nagar, Kurnool city and district.
(3) Shaik Masood Ahmed s/o S. Khaleel Ahmed aged about 50years, Muslim, working as a Library Assistant, Z.P.H School, Vasantha Nagar, Kunool. Resident of H.no: 41-305, kotha peta, Kurnool city and district.
(4) S. Shahabuddin s/o S. Nooruddin, aged about 45 years, Muslim, working as a S.G.Teacher of M.P.P School(Urdu), S.Kotla(vi). Nandyal(md). Kurnool district. resident of H.No:- 45/24K-44C, Prem nagar, SVR colony, sap camp. Kurnool city and district.
(5) Chandamala Chinna Bhusi s/o C. Sheshanna, aged about 56 years, Hindu, working as a ?.?.?.?.?(?), Primary Health Centre, Thalamudipi, Kurnool District. resident of H.no:16-440, College road, Nandikotkur (Town), Kurnool district.

పై దావ నందు DISPUTANT కంపెనీ వారు వారికి రావాల్సిన బాకీ మొత్తం రూ.53,047/- అసలు మరియూ ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పైనా దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 5 వరకు OPPONENTS అయిన మీరు తేది.30-04-2024వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరుపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకోగలరు. లేనిచో మీకు ఏలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తిర్మనించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 30-04-2024

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

DISPUTE NO. 135/2023

Between:
M/s. Capital Chit India Pvt Ltd Kurnool ..... DISPUTANT

V/s

Boya Chintamanu Sunkanna and Others ..... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 5

(1) Boya Chintamanu Sunkanna s/o B.C. Kristanna, aged about 59 years, Hindu, resident of. Hno: 5-42, Hanuman colony. Edula Devarakonda(vi). Devanakonda(Md), Kurnool district.
(2) Thalari Chinna Ayyanna s/o T. Somanna, aged about 49 years, Hindu, working as a Village Revenue Officer. Pothugallu (vi), O/o Tahsildar Office, Krishnagiri(Md), Kurnool District. resident of H.No:- 4-80, B Earrabadu, Pothugallu, Krishnagiri(Md), Kurnool district.
(3) Dudekula Abdul Rahiman s/o D. Hussain saheb, aged about 50 years, Musilm, working as a Village Revenue Officer, O/o Tahsildar Office, Krishnagiri (Md). Kurnool District. resident of H.no: 24-176-6-2, Kondapeta, Dhone(Town), Kurnool district.
(4) Kamale Girmaji Mohan Rao s/o K.G Eranna, aged about 55 years, Hindu, working as a Conductor Gr-2 S2, A.P.S.R.T.C, Yemmiganur Depot, Kurnool district. resident of H.No:- 5/2291, Lakshim peta. Yemmiganur (Town) Kurnool district.
(5) Boya Chintamanu Bramaiah s/o B.C.Sunkanna, aged about 31 years, Hindu, resident of. Hno 5-42, Hanuman Colony, Edula Devarakonda(Vi), Devanakonda(Md) Kurnool district.

పై దావ నందు DISPUTANT కంపెనీ వారు వారికి రావాల్సిన బాకీ మొత్తం రూ.85,117/- అసలు మరియూ ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పైనా దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 5 వరకు OPPONENTS అయిన మీరు తేది.30-04-2024వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరుపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకోగలరు. లేనిచో మీకు ఏలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తిర్మనించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 30-04-2024

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL.

ప్రకటన

"ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా క్లయింటు అయిన శ్రీ అబ్దుల్ ఖాదర్ తండ్రి చిన్న మహబూబు సాబు ఇంటి నంబరు 12/399 బరియల్ గ్రాండ్ ఏరియా, ఎమ్మిగనూరు గ్రామము, ఎమ్మిగనూరు మండలము, కర్నూలు జిల్లా వారు క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తి రిజిష్టరు దస్తావేజు నంబరు 4919/2012 తేది 03-09-2012 ద్వారా పొందియున్నారు. సదరి ఆస్తి ఖజాజి భర్త కటికే నబీ సబు వారు షెడ్యూల్ ఆస్తి ఈ దస్తావేజుకు మొదటి లింకు దస్తావేజు నంబరు 2708/1996 తేది 25-10-1996 మరియు ఖజాబీ గారు పి. మాదన్న గారికి అమ్మిన దస్తావేజు నంబరు 1703/2000, తేది 06-07-2000 ఈ రెండు లింకు డాక్యుమెంటు కనబడటము లేదు. ఈ దస్తావేజులకు సంబంధించిన సర్వ అధికారములు నా క్లయింటుకు కలవు. ఈ ఆస్తి పై ఎవరికైనా ఎటువంటి హక్కు గాని, అధికారములు గాని ఆక్షేపణలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల పైన చిరునామా తెలిపిన న్యాయవాదిని కలిసి మీ యొక్క హక్కులు కానీ, ఆక్షేపణలు గాని నిరూపించుకోవలెను లేనిచో ఈ ఆస్తి పై ఎలాంటి హక్కు అధికారములు లేవని భావించబడును.

షెడ్యూలు

కర్నూలు జిల్లా రిజిస్ట్రేషను, ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రేషన్ ఎమ్మిగనూరు గ్రామము మరియు ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధి

సర్వే నంబరు	ప్లాటు నంబరు	విస్తీర్ణము
211/C3	51	96 చదరపు గజాలు

తూర్పు పడమర : 24 అడుగులు
ఉ.ద : 36 అడుగులు

ఇందుకు చెక్కుబంది :

తూర్పు : కండెక్టరు అయ్యన్న స్థలము
పడమర : గూడు సాబు కొట్టము
ఉత్తరము : రోడ్డు
దక్షిణము : బుడన్ సాబు స్థలము
ఈ మధ్య గలది

బి. నల్లారెడ్డి,
బి.కాం., యల్.యల్.బి.
అడ్వొకేట్, ఎమ్మిగనూరు.

CHANGE OF NAME

I, KATIKA RAMACHANDERJI (Old Name) R/o.Plot No:103, Surya Towers, A-Block, challa compound, Kurnool dist, AP., have changed my name as KATIKA RAMACHANDRAJI (New Name) S/o.KATIKA JEEVO JI.

ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి : ఎంపిపి

ప్రజాశక్తి - మహానంది

శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తమపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని మహానంది ఎంపిపి బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాము పార్టీ మారగానే, తమపై అసత్య ఆరోపణలు, తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో కావాలని అల్లర్లు సృష్టించి, గొడవలు చేయాలని చూస్తున్నారన్నారు. శ్రీశైలం, మహానంది దేవస్థానంలో కార్తికేయ ఏజెన్సీల పేరుతో ఉద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసింది మీరు కాదా, సీతారామపురం గ్రామంలో 1.75 సెంట్లు స్థలాలను గ్రామానికి చెందిన నాయకుడు కబ్జా చేస్తే, అతన్ని మీ పార్టీలో చేర్చుకున్నది మీరు కదా అని ప్రశ్నించారు. ఎంపీపీ పదవి కోసం తమను రూ. 50 లక్షలు డబ్బులు డిమాండ్ చేశారని, శ్రీశైలం నియోజకవర్గంలో మూడు సంవత్సరాలుగా రైతులకు ఎండాకారు పంటలకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అసమర్థ పాలన తమకు నచ్చకనే పార్టీ మారామన్నారు. టిడిపి హయాంలో చక్రపాణి రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేస్తే, ఆయనకు అండగా నిలబడి తమ వంతు ఆర్థిక సహాయం చేశామని, ఈ విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోకుండా, తమ తండ్రిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

నేడు ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

నేడు ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి శనివారం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని అబ్దుల్లాపురం, కోరుమానిపల్లి, తోల్లమడుగు, ఉమ్మాయపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పిడి రామచంద్రారెడ్డి

పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించాలి

- పిడి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - రుద్రవరం : ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించాలని నంద్యాల జిల్లా ఉపాధి హామీ పథకం పీడీ రామచంద్రారెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం రుద్రవరం సచివాలయం పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని వద్ద నీడ, ప్రథమ చికిత్స బాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీరు తదితర వసతులను కల్పించాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఉదయం 5:30 గంటల నుంచి 10:30 గంటలలోపల ఉపాధి పనులు ముగించుకుని వెళ్లాలని కూలీలకు సూచించారు. ఆయన వెంట ఈసీ సుబ్బన్న, క్షేత్ర సహాయకుడు సైమోను తదితరులు ఉన్నారు.

43 మంది వాలంటరీలు రాజీనామా

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : గత మూడు రోజుల నుండి కొలిమిగుండ్లలో మండలంలోని వివిధ గ్రామాల వాలంటరీలు 43 మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీవో సాయి కృష్ణ శనివారం తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో మొత్తం 267మంది వాలంటరీలు ఉండగా ఇప్పటివరకు 204 మంది వాలంటరీలు రాజీనామా చేశారన్నారు.

అభివృద్ధి చేసా.. ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్ళగడ్డ : నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని.. రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆదరించాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని గంగమ్మ గుడి నుండి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్ రెడ్డి, విజయ డైరీ ఛైర్మెన్ ఎస్‌వి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ , కౌన్సిలర్ గోట్లురు సుధాకర్ రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు సురేంద్ర, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు రమేష్ రెడ్డి, వార్డు సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, పట్టణ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్రంలో వైసిపి పాలనలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, బెదిరింపులు తప్ప అభివృద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పాత రైస్‌మిల్ ఏరియాలో ప్రజాగళం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో మురికి కాల్వలను కూడా శుభ్రపరచలేని అధ్వాన్న స్థితిలోకి నెట్టారని విమర్శించారు. డ్రైనేజ్ వ్యవస్థ అధ్వాన స్థితిలో ఉందన్నారు. ప్రజల యోగక్షేమాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, వైసీపీ నాయకులకు పట్టవని ధ్వజమెత్తారు. ఖచ్చితంగా జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి టిడిపి ప్రభుత్వం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, అల్తాప్ హుస్సేన్, బోయ సురేష్, ఖాదర్ బాషా, కార్పెంటర్ షబ్బీర్, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, జనసేన నాయకులు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు : పట్టణంలోని పాత రైస్ మిల్ ఏరియాలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్ కార్పెంటర్ షబ్బీర్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ

సంక్షేమ పథకాలు దక్కాలంటే మళ్లీ సిఎంగా జగన్ కావాలి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

సంక్షేమ పథకాలు దక్కాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ అన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామంలో బనగానపల్లె వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి తరపున ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల పోలింగ్ రోజున ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని టంగుటూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నగదును స్వాధీనం చేసుకున్నట్లు నందివర్గం ఎస్ఐ తిరుపాల్ శనివారం తెలిపారు. సమాచారం మేరకు దాడులు చేసి పేకాట ఆడుతున్న టంగుటూరు బందెల శ్రీనివాసులు, నూర్ హుస్సేని, పెరుమళ్ళ చిన్న పెద్దయ్య, తెలుగు రమణ,బోయ మల్లికార్జున, జూదం గోపాల్, అప్పలాపురం కేడం శేషఫాణి, చాకలి కంబగిరి రాముడు, యనకండ్ల చాకలి వెంకటేశ్వర్లు, బనగానపల్లె షేక్ మహబూబ్ బాష, పాణ్యం మండలం గగ్గుటూరు పొలుగారి సహదేవుడులను అదుపులోనికి తీసుకొని, వారి వద్ద రూ. 31,100 ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు

మే 11న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కోర్టు ఆవరణంలో మే 11వ తేదీ జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్విఎస్ మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణంలో శనివారం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ తగాదాలన్నింటినీ లోక్ అదాలత్‌కు సిఫారసు చేయాలని వారిని కోరారు. ఆళ్లగడ్డ పరిధిలోని పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కక్షిదారులకు అవగాహన కల్పించి జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో నామినేటెడ్ సభ్యులు బి. శివ ప్రసాద్ రావు, డి.సి విజయ్, ఏపిపి సోమశేఖర్ రెడ్డి, డిఎస్‌పి షేక్ షర్ఫుద్దీన్, ఆళ్లగడ్డ, సిరివెళ్ల సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా జడ్జి

నంద్యాల అభివృద్ధి శిల్పా కుటుంబంతోనే సాధ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం అభివృద్ధి చెందాలంటే అది శిల్పా కుటుంబంతోనే సాధ్యమని వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 40వ వార్డు పోపులబట్టి ప్రాంతంలో కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరగబోవు ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డికి అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావళి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పున్న శేషయ్య, జెసిఎస్ కన్వీనర్లు దాల్మిల్ అమీర్, సలాముల్లా, రత్నబాబు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల రూరల్ : రాష్ట్రంలో వైసిపి గాలి వీస్తుందని, రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని నంద్యాల వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నంద్యాల నియోజకవర్గంలోని చాపిరేవుల, సుబ్బారెడ్డి పాలెం గ్రామాల్లో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎర్రబోలు పురుషోత్తం రెడ్డి, ఎంపిటిసి, చాపిరేవుల సర్పంచి బోయరేవుల దేవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో మంచి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి విలువైన ఓట్లను వేసి అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, ఆకుమళ్ల రహీం, చాపిరేవుల నాయకులు ఎర్రబోలు గోవిందరెడ్డి, శివారెడ్డి, జూపల్లి మల్లికార్జున రెడ్డి, శతభూషణ రెడ్డి, బాలిరెడ్డి, హరినాథరెడ్డి, విజయరాజు, ప్రకాశం, దిబ్బన్న, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి పాలెం నాయకులు సాంబిరెడ్డి, ఆళ్ల గంగిరెడ్డి, శేషిరెడ్డి, తిమ్మారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

సి విజిల్‌లో ఫిర్యాదు చేస్తే నిమిషాల్లో చర్యలు

సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే వంద నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని ఆదోని ఎన్నికల అధికారి, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ వెల్లడించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడారు. ఎన్నికల నిర్వహణపై ఏదైనా సందేహాలుంటే కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 08512252339 హెల్ప్ డెస్క్ సంప్రదించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రైవేటు ఆస్తుల పై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి పది గంటల తర్వాత ప్రచారం తదితర వాటిపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని పేర్కొన్నారు. ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుని ఫోన్ నెంబర్, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలు తీసి సీ విజిల్ యాప్ ద్వారా పంపాలని తెలిపారు. లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిక్గా లోకేషన్ నమోదవుతుందన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు

పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సెక్టరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 నాటికి పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన మౌలిక వసతులు త్రాగు నీరు, విద్యుత్, షెడ్, ఫర్నీచర్, సైన్ బోర్డులు, బారికేడింగ్, టాయిలెట్స్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు మొద లకు సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పీఓ, ఏపీఓల శిక్షణలో వారు తప్పకుండా పాల్గొని సందేహాలను తీర్చాల న్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు మూడు గంటలు ముందుగా సెక్టోరల్ అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షం చాలన్నారు. గంటన్నర ముందుగా మాక్ పోలింగ్ నిర్వహి ంచాలన్నారు. పలు అంశాలపై సబ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనా సుల్తానా, సెక్టరల్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి

వైసిపికే పట్టం కట్టండి

- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సంక్షేమ సారధి సీఎం జగన్ మోహన్ రెడ్డి మరోసారి పట్టం కట్టాలని వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శనివారం పట్టణంలో 16వ వార్డు నందు బుట్టా రేణుక ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, వార్డు కౌన్సిలర్ వహీద్, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ తెచ్చారని కొనియాడారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థిం చారు. ప్రచారంలో వార్డ్ కౌన్సిలర్ వాహీ ద్, జిక్రియా, సుకూర్, బజార్ రెడ్డి, వాహబ్, అబిద్, సాజిద్, గోవిందు, ఖీబ్రీయ, జావిద్, ఫరూక్,చాందు, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారద, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచ పురం వెంకటేష్, జిల్లా వక్ బోర్డు ఉపాధ్య క్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అబ్రార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలువండి

- బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి - నందవరం : మండల పరిధిలోని ధర్మపురం, కనికూరిపేట గ్రామాల్లో వైసిపి యువ నాయకులు బుట్ట ప్రతుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, నియోజకవర్గం బిసి సెల్ నాయకులు విరుపాక్షిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడుగుతున్న బుట్టా ప్రతుల్

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న బివి

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు: తాలుక పరిధిలోని గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గొబ్బెరిగాళ్ళ నాగేంద్ర, గొబ్బిరిగాళ్ళ వెంకటేష్, కురువా సురేష్, రాజోలి రాముడు, ముస్లిం బావన్న, కూరువ మాదన్న వారి అనుచరులు సుమారు 100 మంది ఎమ్మిగనూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపర్ 6 పథకాలకు ఆకర్షితులై తెలుగు దేశం పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. అంతకుముందు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి బివి ఆహ్వానించారు.

బనవాసి వైసిపి కార్యకర్తలు చేరిక

మండల పరిధిలోని బనావసి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సుమారు 100 కుటుంబాలు బివి జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బివి ఆహ్వానించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఆదోని : విద్యుత్ సరఫరాలో ఆదివారం అంతరాయం ఉంటుందని ఏడి పురుషోత్తం, డి1 ఏఈ నాగభూషణం తెలిపారు. ఇండోర్ సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా ఆదోనిలోని హవన్నపేట, ఎస్‌కెడి కాలనీ, కోర్టు ప్రాంగణం, ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులతో సహకరించాలని కోరారు.

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదోనిలోని తన నివాసంలో టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి డాక్టర్ పివి పార్థసారథి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరితో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్సర్ భాష, ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజీబ్ అహ్మద్ శ్రీకాంత్ రెడ్డి బుద్ధారెడ్డి మారుతీ రావు, గోనె హాల్ గోపాల్ రెడ్డి, రంగన్న, జయరాం, వాల్మీకి నగర్ వెంకటేష్, దొడ్డనకేరి శివప్ప, పాడగల అయ్యన్న, మధిర వీరేష్ , రవి, లక్ష్మీనారాయణ, ఆరే కల్ రామకష్ణ, సజ్జత్,, మల్లి, అల్తాఫ్, మహిళా నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మంత్రాలయం:** చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను టిడిపి అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలోని తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. యువ నాయకులు రామకృష్ణారెడ్డి, కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాజీ డిసిసి నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డిలు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. **హాలహార్విలో** సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కేక్ కట్ చేసి సంబరాలు చేసు కుంటున్న నాయకులు

హాలహార్విలో ..

నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వస్తున్న వీర బద్రగౌడ్

ఆలూరు టిడిపి అభ్యర్థిగా వీరభద్ర గౌడ్ నామినేషన్

ప్రజాశక్తి - ఆలూరు

టిడిపి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి.వీరభద్రగౌడ్ నామినేషన్ వేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాము నాయక్‌కు పత్రాలు అందజేశారు. మరో నామినేషన్ వీరభద్ర గౌడ్ తయుడు గిరిమల్లెష్ గౌడ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయం నుండి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీగా వెళ్లిన వీరాబద్రగౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివలర్పించారు. వైకుంతం శివప్రసాద్, ఎరూరు మీనాక్షి నాయుడు, మనేకుర్తి రాజశేఖర్,అశోక్,సుధాకర్, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కౌతాళం : మండల పరిధిలోని మధిర, పొదలకుంట గ్రామాలలో టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రంగస్వామి, అమ్రేష్, చంద్రశేఖర్, నాగరాజు, రామాంజనేయులు మండల అధ్యక్షులు ఈడిగ హనుమంతు జనసేన మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఆయా గ్రామా నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో బాలనాగిరెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై శ్రీ మఠానికి చేరుకున్న ఆయనకు శ్రీ మఠం సహాయక పిఆర్వో హెున్నొళ్ళి వ్యాసరాజాచార్ బింధు మాధవస్వామి ద్వార పాలక అనంతస్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బృందావనాన్ని, వాధీంద్ర తీర్థుల బృందావనాన్ని, శ్రీ సుయమీంద్ర తీర్థులు శ్రీ సుధర్మేంద్రతీర్థులు, శ్రీ సువ్రతీం ద్రతీర్థులు, శ్రీ సుజయీంద్ర తీర్థులు, శ్రీ సుశమీంద్రతీర్థులు శ్రీ సుయతీంద్ర తీర్థుల బృందావనాలను అశ్వర్థ వృక్షం, శమీ వృక్షం, తులసి బృందావనాలను దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట వైసిపి నాయకులు బాబురెడ్డి మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి తదితరులు ఉన్నారు.

దర్శనం అనంతరం బయటకు వస్తున్న బాలనాగిరెడ్డి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గడివేముల

పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని కోరుతూ శనివారం గడివేముల మండలంలోని బూజునూరు, గడివేముల గ్రామాలలో ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సిపిఎం నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఏసురత్నం, ఆత్మకూరు డివిజన్ అధ్యక్షులు రణధీర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడివేముల మండలంలోని గ్రామాలలో తాగునీరు, రైతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటన్నింటిని పరిష్కరించేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, రాబోవు రోజుల్లో కూడా మరిన్ని ఉద్యమాలు చేపట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదల కోసం ఉద్యమాలు చేసి, వారి సమస్యలను పరిష్కరించేందుకు పోరాడే సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలు, రామ్ నాయక్, మారెన్న, సత్యనారాయణ, మనోహర్, ప్రభాకర్, మూగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

వైసిపిలోకి 30 కుటుంబాలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జూపాడుబంగ్లా మండలం తాటిపాటి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు శనివారం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోసిక తిరుమలేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ కోసిక తరున్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వైసిపిలో చేరిన మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచి సుదర్శన్ గౌడ్, మొల్ల మాలిక్, సంచుల అబ్దుల్ రెహమాన్, మొహమ్మద్ హుస్సేన్, రెహ్మతుల్లా, మొల్ల హుస్సేన్ తో పాటు మరికొందరికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు తోకల కృష్ణా రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అల్లావుద్దీన్, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, చాకలి మద్దిలేటి, సమర, చంద్రశేఖర్, వంశీ, కిరణ్, రాము, రాజు, లక్ష్మన్న, నాగార్జున, రాజేష్, శ్రీనాథ్, పవన్, మహేంద్ర, అంజి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం : కోట్ల

ప్రజాశక్తి - ప్యాపిలి

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గడిగరేవుల గ్రామంలో శుక్రవారం రాత్రి పిడుగు పడి దాదాపు 25 గొర్రెలు చనిపోయాయి. విషయం తెలుసుకున్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు నాగేశ్వరావు యాదవ్, వలసల రామకృష్ణలు శనివారం గ్రామాన్ని సందర్శించి బాధిత గొర్రెల పెంపకందారులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే నష్టపోయిన బాధితులకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు. పశు బీమాను చెల్లించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గొర్రెల పెంపకం దారులను ఆదుకోకపోవడం సిగ్గుచేటన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 45 ఏళ్లు పైబడిన గొర్రెల కాపరులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటమన్నారు. రాబోయే ఎన్నికల్లో

మాట్లాడుతున్న డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

టిడిపి భారీ విజయాన్ని సాధించి రైతుల కష్టాలను తీరుస్తామన్నారు. కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, మురళి కృష్ణ గౌడ్, రామసుబ్బయ్య, సీమ సుధాకర్ రెడ్డి, ఆర్ఈ నాగరాజు, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగలూటీలో టిడిపి నేతలు ప్రచారం

ప్రజాశక్తి - మిడుతూరు : మండలంలోని నాగలూటీ గ్రామంలో టిడిపి నాయకులు రవీంద్రబాబు, రంగారెడ్డి, బాబుసాహెబ్‌ల ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి

ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్న శివానందరెడ్డి

మాండ్ర శివానందరెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డిలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అమూల్యమైన ఓటు స్థానికుడైన గిత్త జయసూర్యకి వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రామలింగేశ్వర్ రెడ్డి, కృష్ణ, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రమణారెడ్డి, గుండం రమణారెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, వంగల శివరామిరెడ్డి, రవి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేయాలి : గంగుల

ప్రజాశక్తి - చాగలమర్రి

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిల గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా సైనికుల్లా గ్రామీణ స్థాయి నుంచి పని చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి సూచించారు. శనివారం చాగలమర్రి మండలం ముత్యాలపాడు, తోడేండ్లపల్లె, వనిపెంట, గొడెగనూరు, శెట్టివీడు, చింతలచెరువు, పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో కార్యకర్తల విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజాయతీగా పని చేసిన వారిని గుర్తించి గౌరవిస్తామన్నారు. వైసిపితోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమ సాధ్యమవుతాయని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఓటుతో ఇంటికి సాగనంపుదామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి

సమావేశాల్లో మాట్లాడుతున్న గంగుల

వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచిలు గోవిందయ్య, బాలీశ్వరరెడ్డి, సంజీవరాయుడు, బంగారు షరీఫ్, మౌలిబాష, లక్ష్మిదేవి, ఎంపిటీసీలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, వైసిపి నాయకులు శేషు రమేష్, రామ గురివిరెడ్డి, రాధిక, సుబ్బయ్య, వీరయ్య, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాలలో వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని ఇస్కాల గ్రామంలో 13 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్టు ఎంపీడీవో సరస్వతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇస్కాల గ్రామంలో 16 మంది వాలంటీర్లు ఉండగా 13 మంది రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు.

23న బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని జి.వీరాపురం గ్రామంలో ఈ నెల 23న ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు శనివారం తెలిపారు. గ్రామంలో వెలసిన సుంకుల పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనదలచినవారు 23వ తేది ఉదయం 7 గంటలలోపు ప్రవేశరుసుం రూ.500 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలుగా నిలిచినవారికి బహుమతులు వరుసగా రూ.35 వేలు, రూ.25వేలు, రూ.20వేలు, రూ.15 వేలు, రూ.10వేలు, రూ.5 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రజలందరికి భోజన వసతి ఉంటుందని వివరించారు. వివరాలకు సెల్ 9666539279, 9866783974, 9951053466, 9963019710 8096814685 సంప్రదించాలని కోరారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

నూతన వధూవరులతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్, ఎం నాగేశ్వరరావు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ ధర్మారెడ్డి, తమ్మడపల్లి ఫ్రాన్సిస్, మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు శివప్రసాద్, వేల్పుల నాగన్న, జూపాడుబంగ్లా కాంగ్రెస్ నాయకుడు తాటిపాడు ఉస్మాన్ భాష, సీతారాముడు, పాములపాడు సోమన్న, లక్ష్మాపురం భూసి గౌడ్, నందికొట్కూరు వామపక్ష నేతలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

మాజీ ఎంపిపి డాక్టర్ మహేశ్వరయ్య మృతి

ప్రజాశక్తి - ఆత్మకూరు : ఆత్మకూర్ మాజీ ఎంపిపి డాక్టర్ మహేశ్వరయ్య శనివారం ఉదయం మృతి చెందారు. గత కొద్ది రోజుల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కర్నూల్లో వైద్య సేవలు పొందుతున్న ఆయన కోలుకోలేక మృతి చెందారు. ఆత్మకూరు మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన ఆయన ఆత్మకూరు పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. నాటి కాంగ్రెస్ హయాంలో శ్రీపతిరావుపేట గ్రామం నుండి ఎంపిటిసిగా గెలిచి ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించారు. ఈయన మృతి వార్త తెలుసుకొని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆయన మృతదేహానికి నివాళ్లులర్పించారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా 74 కేజీల కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద, శనివారం మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు తిరుపతయ్య. సాఫ్ట్వేర్ ఇంజనీర్ శివరామకృష్ణ యాదవ్ ఇంటి వద్ద చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన 74 కేజీల కేకును శ్రీశైలం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కట్ చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ సర్పంచి గోవిందరెడ్డి, ఇటీవల టిడిపిలో చేరిన కౌన్సిలర్లు గౌస్ లాజం, యూనుస్, మహబుతుల్లా. రహిమాన్. టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్ కార్యదర్శి అబ్దుల్లాపురం భాష. మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి. లాయర్లు గిరిరాజు బతుకులయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గడివేముల : మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు ఎస్ఏ రఫీక్, పి జయంత్ రెడ్డి, వి సుదర్శన్ రెడ్డి, ఎస్ఏ ఫరూక్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని, పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి గౌరు చరితరెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

గడివేములలో..

సున్నిపెంట గ్రామంలో

బాల నాగిరెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వండి

టిటిడి పాలకమండలి సభ్యులు వై సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వై బాలనాగిరెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని టిటిడి పాలకమండలి సభ్యులు వై సీతారామిరెడ్డి మంత్రాలయంలోని రామచంద్ర నగర్, సుజయీంద్ర నగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. వైసిపి నేతలు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పెట్రోలు బంక్ శీను ఆధ్వర్యంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ప్రచారం చేస్తున్న టిటిడి పాలకమండలి సభ్యులు వై సీతారామిరెడ్డి

శనివారం ఉదయం రామచంద్ర నగర్‌లో వైసిపి నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెద్దకడబూరు : మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై బాలనాగిరెడ్డిని గెలిపించాలని వైసీపీ రాష్ట్ర యువజన నాయకులు వై ప్రదీప్ రెడ్డి,

ప్రచారం చేస్తున్న ప్రదీప్ రెడ్డి

మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని దొడ్డి మేకల, కల్లుకుంట గ్రామాల్లో సర్పంచ్ చంద్రశేఖర్,గజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసిపిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాం, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి తిమ్మప్ప యాదవ్ మృతి

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని మొల గవల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఎంపిటిసి చెన్నంపల్లి తిమ్మప్ప యాదవ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.

చెన్నాంపల్లి తిమ్మప్ప యాదవ్(ఫైల్ ఫోటో)

టిడిపి నాయకులు వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున,మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు, మనేకుర్తి రాజశేఖర్, వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి విరుపాక్షి తనయుడు బుసినే చంద్ర శేఖర్,నాయకులు అశోక్ యాదవ్, రాంనాథ్ యాదవ్, అంజినయ్య, ఎంపిటిసి పటేల్ యాదవ్,సర్పంచ్ మోహన్ రాజ్, సోమన్న, శీనప్ప, యంకన్న,మాణిక్య తదితరులు తిమ్మప్ప యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మొలగవల్లి గ్రామంలో టిడిపి విజయంలో తిమ్మప్ప యాదవ్ కీలక పాత్ర పోషించారు. పార్టీ ఆవిర్భావం నుండి టిడిపిలో కొనసాగారు. 2014లో ఎంపిటిసిగా విజయం సాధించారు.

సెలవుల్లో స్కిల్స్ నేర్చుకోవాలి

ప్రజాశక్తి - నందవరం

వేసవి సెలవులలో కంప్యూటర్, పుస్తక పఠనం చేస్తూ స్కిల్స్ పెంచుకోవాలని ఏసీపీ విజయ సూర్య కుమారి, జిసిడివో సునీతలు విద్యార్థులకు సూచించారు. శనివారం వారు కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి స్టాఫ్ మీటింగ్ పెట్టి విద్యార్థులతో ముఖా ముఖీ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పిల్లలకు ఇచ్చే అల్పాహారాన్ని రుచిచూసి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో వంద శాతం ఉతీర్ణత సాధించినందుకు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసీపీ విజయ సూర్య కుమారి, జిసిడివో సునీత

తాగు, సాగునీరు అందించే వారికే ఓట్లు వేయాలి

రైతు సంఘం

ప్రజాశక్తి - కౌతాళం

మండల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే నాయకుడికి ప్రజలు ఓటు వేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య కోరారు. శనివారం నిర్వహించిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, వైద్య పరంగా అన్ని రంగాల్లోనూ వెనకబడిన ప్రాంతమని సమస్యలు తీర్చే వారికే ఓట్లు వేయాలని ఆయన పేర్కొన్నారు. నాయకులు గ్రామానికి ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు సాగు నీరు అందించాలని నిలదీయాలన్నారు. తుంగభద్ర నది నుంచి వరద కాలువ నిర్మించి, కరువు, వలసలు నుంచి ఎవరైతే మాకు హామీ ఇస్తారో వారికి మా ఓటు వేస్తామని చెప్పాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య అన్నారు. రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు

వెంకటేశులు మీలగిరి ఈరన్న రైతు సంఘం నాయకులు ఉలిగయ్య , రామాంజనేయులు, ఈరన్న, నాగరాజు, మారయ్య, తాయన్న తదితరులు పాల్గొన్నారు..

జీవిత బీమా నమోదులో నిర్లక్ష్యం తగదు

జైభీమ్ ఎంఆర్పియస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

సహజ మరణం, ప్రమాద బీమా నమోదు చేయడంలో అధికారులకు నిర్లక్ష్యం తగదని జైభీమ్ యంఆర్పియస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హితవు పలికారు. శనివారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం గ్రామానికి చెందిన దళిత చిక్కం మూర్తి నేడు చిలకలడోణ గ్రామంలో మానసికంగా బాధపడి ఆకస్మికంగా మరణించడం జరిగిందని తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ అధికారులు డప్పు కళాకారుడైన మూర్తికి ప్రభుత్వం నుండి మంజూరైన అయిన పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిజేశారని వారిని సస్పెండ్ చేసేవరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్

నివాళ్లు అర్పిస్తున్న చిక్కం జానయ్య, చిత్రంలో మృతి చెందిన డప్పు కళాకారుడు చిక్కం మూర్తి (ఫైల్ ఫోటో)

ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మాదిగ రత్నం, నియోజకవర్గ కన్వీనర్ గుండు పోగులు మాదిగ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రాఘవేంద్ర రెడ్డిని గెలిపించండి : టిడిపి

ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పెద్దకడబూరు : టిటిడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డికి ఓటు వేయాలని టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి,మాధవరం రామకృష్ణ రెడ్డి పెద్దకడబూరు మండలంలోని కమ్మలదిన్నె, హెచ్ మురవణి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బసల దొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు,నరసన్న, బీంరాయుడు, తాయప్ప, సత్యన్న,రంగన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలుకలడోన గ్రామంలో..

ప్రజాశక్తి - మంత్రాలయం : చిలుకలడోన గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు మాధవరం, గ్రామ మాజీ సర్పంచ్ ఎన్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

చిలుకలడోన గ్రామంలో.. ప్రచారం చేస్తున్న నాయకులు

'బాల నాగిరెడ్డిని గెలిపించుకుంటాం'

ప్రజాశక్తి - మంత్రాలయం : బిసి సోదరులంతా ఒక్కటై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని గెలిపించుకుంటామని మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన బిసి నేతలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో వైసిపి మండల ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారు కలుసుకుని మద్దతు తెలిపారు. సాగు, తాగు నీటిని సకాలంలో అందించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపికే దక్కుతుందని చెప్పారు. జరుగనున్న ఎన్నికల్లో మరోసారి బాలనాగిరెడ్డినే గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

టిడిపిలో చేరిన నాయకులు

వైసిపిని వీడి టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి యువ నాయకుడు ఎన్ రామకృష్ణరెడ్డి సమక్షంలో టిడిపి గూటికి చేరారు. శనివారం రచ్చుమర్రి గ్రామ వైసిపి నాయకులు న్యాయవాది విజయ్ కుమార్, తిక్కారెడ్డి వర్గం నుంచి చిదానంద, బోయ గుండ్రాయి నరసింహులు ఆధ్వర్యలో పలు కుటుంబాలు టిడిపి అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి రాఘవేంద్ర రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉసెని, వీరేష్, తిమ్మప్ప, రామయ్య, యాగంటి నాగరాజు, హనుమంతు, బంగారయ్య ముక్కారప్ప, చిన్న పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి : ఎస్ఐ

ప్రజాశక్తి - కౌతాళం

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని ఎరిగేరి, చిరుతపల్లి గ్రామాలలో కావాతు నిర్వహించారు. ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

వైసిపిని గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు

- కో ఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్

ప్రజాశక్తి - చిప్పగిరి

నిరుపేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మరల వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్, వైసిపి నాయకులు అన్నారు. శనివారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని పలు మండలాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, మహిళలు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు మాకు అందుతున్నాయని, మరల జగనన్నే మాకు కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రతి వైసిపి కార్యకర్త సైనికుల వలె గ్రామాలలో తిరుగుతూ ఎంపీ అభ్యర్థి రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి నాయకులు శ్రీరాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కో ఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్, నాయకులు

బనగానపల్లె కోటపై టిడిపి జెండా ఎగరేస్తాం

నిరాడంబరంగా బిసి జనార్దన్‌రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధించి టిడిపి జెండాను ఎగరేస్తామని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్థన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం బనగానపల్లె బిసి గురు రెడ్డి కాలనీ దర్గాలో బిసి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడి నుండి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో నిరాబండరంగా వచ్చి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రిట్నరింగ్ అధికారి కామేశ్వరరావు సమక్షంలో ఎన్నికల నియామవళి ప్రకారం నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బిసి జనార్థన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా , కుమారుడు బిసి మనోహర్ రెడ్డి , కుమార్తెలు మనోరమ రెడ్డి, మహాలక్ష్మి, అల్లుడు రమణ రెడ్డి, పుస్కిన్ రెడ్డితో పాటు సోదరులు మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి, బిసి రామనాథ్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల నియమావళిని అనుర్తిస్తూ ఎన్నికల అధికారుల అభ్యర్థన మేరకు భారీ ర్యాలీ లేకుండా నిరాడంబరంగా కుటుంబసభ్యులతో కలిసి బిసి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ఆయన, కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కార్యకర్తల మద్దతుతో బనగానపల్లె కోటపై టిడిపి జెండాను ఎగరవేస్తామని తెలిపారు. వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విధ్వంసం అక్రమ కేసులు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వైసిపి రాక్షస పాలనకు అంతం పలికి టిడిపి ప్రజాపాలన కోసం టిడిపిని గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలవనున్నట్లు బిసి జోస్యం చెప్పారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చినందుకు , నియోజకవర్గాన్ని మళ్లీ అభివద్ధిపథంలో పయనించేందుకు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి , ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, టిడిపి నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, వంగల పరమేశ్వర రెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్ పాతపాడు ,కాపులపల్లె సర్పంచులు బెడదల మహేశ్వరరెడ్డి, తులసి రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి నాయకులు రాయలసీమ సలాం, టిప్ టాప్ కలాం, లాయర్ నాగేంద్ర రెడ్డి ,ఎర్రగుడి భాస్కర్ రెడ్డి, బొబ్బల మద్దిలేటిరెడ్డి, పసుపల బాల నాయుడు, మీరాపురం నారాయణరెడ్డి, పాతపాడు శంకేశ్వరరెడ్డి, కటకవానుకుంట బాలరాజు యాదవ్ ,నాగయ్య యాదవ్, పాతపాడు చిన్నస్వామి, గంధం హుసేని, అల్తాప్ హుస్సేన్, కార్పెంటర్ షబ్బీర్, ఖాదర్ బాషా, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో నామినేషన్ వేయడానికి వెళ్తున్న బిసి జనార్దన్‌రెడ్డి

రెండు నామినేషన్లు దాఖలు : బనగానపల్లె నియోజకవర్గానికి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి తరపున బిసి జనార్దన్ రెడ్డి, బిసి ఇందిర రెండు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు తెలిపారు.

అద్దె వాహనం కావాలి: సిడిపిఒ

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ ఐసిడిఎస్ కార్యాలయానికి అద్దె వాహనం కావాలని పత్తికొండ సిడిపిఒ నరసమ్మ తెలిపారు. శనివారం ఐసిడిఎస్ కార్యాలయంలో పత్రికా విలేకరులతో సిడిపిఒ మాట్లాడుతూ గతంలో ఐసిడిఎస్ కార్యాలయానికి అద్దె వాహనం ఉండేదని, కాలపరిమితి ముగిసిందని అన్నారు. పత్తికొండ ప్రాజెక్టుకు కమిషనర్ డబ్ల్యుడి అండ్ సిడబ్ల్యు అసిస్టెంట్ డైరెక్టర్ అమరావతి కార్యాలయం వారి Enat NO WCD02-ICDS WD &CW dated 2021 అక్టోబర్ 7న ప్రకారం అద్ద ప్రాతిపది వాహనం సమర్పించడానికి అనుమతులు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యాలయానికి వాహనం సమకూర్చు వారు కొటేషన్ తోపాటు వాహనం ఆర్ సి డ్రైవర్ లైసెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్ పొల్యూషన్ ఇన్సూరెన్స్ పత్రాలను 25-05-2024 లోపు సమర్పించాలని తెలిపారు.

ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని శనివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో జరుగుతున్న మరమ్మతు పనులను మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రానున్న సందర్భంగా ఈ నెల 21వ తేదిలోపు రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిశీలకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని భూగర్భ జల శాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా సాంకేతిక పరంగా అవసరమైన కంప్యూటర్స్, ప్రింటర్స్, స్కానర్స్, ఇంటర్నెట్, వైఫై, టివి ఏర్పాటు చేయాలని డిఆర్ఒను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి, డిఆర్ఒ మధుసూదన్ రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ నాగరాజు, ఇఇ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదారిన వెళ్తే ముక్కు మూయాల్సిందే...

ప్రజాశక్తి -పత్తికొండ

చిన్నపాటి వర్షానికి గుంతులలో మురుగు నీరు చేరి దుర్వాసనతో ఆఫీసులకు వెళ్లాలంటే ముక్కు మూయాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం వర్షం కురవడంతో గుంతలలో నీరు చేరాయి. ఎన్నో ఏళ్లుగా తహశీల్దార్ , అగ్రికల్చర్, సబ్ రిజిస్టార్, గత రెండేళ్ల క్రితం పత్తికొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆ కార్యాలయానికి వెళ్లాలన్న ప్రధాన రహదారి గుండా వెళ్లాలి. ఏ అధికారి కూడా ఆ రహదారి పట్టించుకున్న పాపాన పోలేదు. కార్యకలాపాలకు వచ్చిన ప్రజలు, వికలాంగులు వృద్ధులు ఇబ్బందులు పడుతూ నానా అవస్థలు పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆఫీస్ ప్రాంగణాల్లో సిసి రోడ్లు వేయాలని ప్రజలు కోరారు.

జీతాల చెల్లింపునకు ఆటంకం లేకుండా చూడాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఉపాధ్యాయుల జీతాల చెల్లింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని యుటిఎఫ్ జిల్లా నేతలు రవికుమార్ హేమంత్ కుమార్ జయరాజు సోమన్న ట్రెజరీ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జయలక్ష్మికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి సోమన్న కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో చాలామంది ఉపాధ్యాయులు సంబంధించి జీతాల బిల్లులు సబ్మిట్ చేసే సమయంలో కొత్తగా మ్యాపింగ్ సమస్యలు ఎదురతున్నాయన్నారు. అందులో ప్రధానంగా జడ్‌పిపిఎఫ్ , ఎపిజిఎల్ ఐసి నెంబరును సిఎఫ్ఎంఎస్ ఐడితో మ్యాపింగ్ చేసే సందర్భంలో కొంతమంది ఉపాధ్యాయులకు మ్యాపును అదర్స్ అని వస్తుందన్నారు. జీతాల బిల్లు సబ్మిట్ చేయుటకు వీలుకావటం లేదన్నారు. ఎపిజిఎల్ఐసి బాండ్స్‌కు సంబంధించి సప్లయ్ విషయంలో అందరికీ బాండ్స్ రావడం లేదన్నారు.

అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ వినతి ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

చెన్నకేశవ స్వామి జాతరలో ఇంతియాజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని బుధవార పేటలో నిర్వహిస్తున్న శ్రీ చెన్నకేశవ స్వామి జాతర కార్యక్రమానికి కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బుధవారపేటలోని వైసిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జి కేదార్నాథ్, మాజీ మేయర్ బంగి అనంతయ్యతో కలిసి వార్డులో పర్యటించారు. తనకు ఓటేసి గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. అంతకుముందు ఆయన నగరంలో ప్రారంభించిన సుమన్ టివి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపిలోకి భారీ చేరికలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపిలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం 18వ వార్డులోని జొహరాపురం వాసులు మక్బుద్, సమీ, సమీర్, జునైద్, జహీర్ తో పాటు సుమారు 300 కుటుంబాలతో వలి, లాజర్, టైలర్‌శ్రీను, మోహన్, సలీం, లేపాక్షి ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ , కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి. మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరి వారి పూర్తి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసిపిలోకి బిజెవైఎం నాయకులు

కర్నూలు నగరంలోని బిజెవైఎం నాయకులు శనివారం వైసిపి కండువాను కప్పుకున్నారు. ఈ మేరకు వారు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఎన్నికలను కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు అహ్మద్ అలీ ఖాన్‌ల సమక్షంలో వారు చేరారు. చేరిన వారిలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వరయ్యతో పాటు పలువురు ఉన్నారు.

కోతికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్‌లో కోతులు ఎక్కువగా సంచరిస్తున్నాయి. అయితే ఒక కోతి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై శనివారం సాయంత్రం మృతి చెందింది. మృతి చెందిన కోతిని స్మశానం దగ్గరకు కొంతమంది గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో కూడా కొన్నిసార్లు కోతులు ఇక్కడ చనిపోతున్నప్పటికీ కొంతమంది గ్రామస్తులు వాటికి మనిషి భౌతికకాయం మాదిరిగా ఊరేగించి స్మశానంలో అంత్యక్రియలు చేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. అంతేకాక కోతి చనిపోయిన మూడు రోజులకు, 11 రోజులకు సమాధి దగ్గరకు పోయి ప్రత్యేక పూజలు చేస్తుంటారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా డిమాండ్ చేశారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించరు. అనంతరం విసి సాయి గోపాల్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు ,విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ ఫర్ మెన్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులందరూ పేద బడుగు బలహీన వర్గా వర్గాలకు చెందిన వారని జగనన్న విద్యా దీవెన (జె.వి.డి) వారి తల్లిదండ్రుల అకౌంట్ లోకి పడితే వారు కాలేజ్‌కి ఫీజు కట్టే పరిస్థితి ఉందన్నారు. కానీ కళాశాల ప్రిన్సిపల్ జెవిడి పడకపోయినా కాలేజీ ఫీజు కట్టాలని విద్యార్థులను బలవంత పెడుతూ వారికి హాల్ టికెట్లు యివ్వకుండా నిరంకుశంగా ప్రవర్తిస్తుందన్నారన్నారు. జెవిడి విడుదల కాకపోతే విద్యార్థులు ఏవిధంగా ఫీజులు కడతారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కళాశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి, శివ, మనోజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్లస్టర్ యూనివర్సిటీ ముందు ధర్నా చేస్తున్న విద్యార్థు